# నవ వసంతం

**తవ్వా ఓబుల్‌రెడ్డి**



**విజయరాఘవరెడ్డి మొగసాలలో అరుగుపై కూర్చుని గంగులయ్యతో గడ్డం గీయించుకుంటున్నాడు. గేటు దగ్గర ఇద్దరు అంగరక్షకులు పరిసరాలను గమనిస్తున్నారు. ఇస్త్రీ బట్టల మోదతో వచ్చిన రామన్న వాటిని మంచంపై పెట్టి రెడ్డెమ్మ కోసం ఇంట్లోకి కేక వేసినాడు.**

" గడ్డం గీకేటప్పుడు సేతులెందుకు వణికిచ్చవురా? పిరికి నాయాలా" అద్దంలో మొహాన్ని చూసుకుంటూ గంగులయ్యను మందలించినాడు విజయరాఘవరెడ్డి.

"అబ్బెబ్బే.. అదేం లేదులేబ్బా.. నరాల జబ్బుతో సేతులు వణుకుతాండయ్" సంజాయిషీ చెప్పుకున్నాడు గంగులయ్య.

"ఖూనీలు చేయించే మనిషికి గడ్డం గీయడమంటే మాటలా!?" తన సంజాయిషీకి కొనసాగింపుగా మనసులో అనుకున్నాడు.

ఎంతో జాగ్రత్తగా ఒళ్ళు దగ్గర పెట్టుకుని గడ్డం గీస్తున్న గంగులయ్య ఒకటికి పదిసార్లు కత్తిని కరుకు రాతిపై నూరుకుంటున్నాడు.

" ఒరేయ్! గంగులూ గడ్డం మింద ఒకసారి గీకడానికి కత్తిని నూరుసార్లు నూరుతాండవ్ ఏందిరా?" అసహనంగా గద్దించినాడు విజయరాఘవరెడ్డి.

ఏం మాట్లాడితే ఏం బరువో అన్నట్లుగా తలగీరుకుంటూ మౌనంగా నేలపైకి చూపు తిప్పినాడు గంగులయ్య. ఐదేళ్ల కిందట ఊళ్ళో గలాట పడినప్పుడు ఒకేసారి నలుగురిని నరికించి, చంపించిన విజయరాఘవరెడ్డి ఉగ్ర రూపం గుర్తుకు వచ్చింది గంగులయ్యకు.

"ఖూనీలు చేయించే మనిషికి గడ్డం గీయడమంటే మాటలా?" మళ్ళీ మనసులో అనకున్నాడు గంగులయ్య.

"ఊళ్ళో పిల్లనాయాళ్ళు ఏందిరా... అట్ట కేకలేచ్చా పరిగెత్తాండారు? గంగులయ్యను ప్రశ్నించినాడు విజయరాఘవరెడ్డి.

"ఉగాది గదూ సోమీ.. వసంతాలు సల్లుకుంటాండరు" ముక్తసరిగా జవాబు చెప్పినాడు గంగులయ్య.

ఏటా, పిలువని పేరంటం మాదిరిగా కరువుకాటకాలు వచ్చిపోతున్నా, ఊళ్ళో ఎవరి తాహతుకు తగినట్టుగా వాళ్ళు ఉగాది పండుగ చేసుకుంటున్నారు. వసంతాల పండుగగా, ఓలిగెల పండుగగా పిలిచే ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. బావా బావమరుదులు, అత్తాకోడల్లూ, వదినా మరదల్లూ, మామా అల్లుల్లూ, వరుసైన వాళ్ళంతా పొద్దుపొడవక ముందునుండే వసంతాలు చల్లుకోవడం ప్రారంభించినారు. వసంతాలు చల్లుకుంటూ వీధుల వెంట వీరంగం చేస్తున్నారు కొందరు. వరుసైన వారి ధాటికి తట్టుకోలేక వసంతాల బారి నుండి తప్పించుకునేందుకు ఇళ్ళలోకి దూరి దాచి పెట్టుకుంటున్నారు మరికొందరు.

ఊరంతా ఇదే వాతావరణం.

విజయరాఘవరెడ్డికి క్షవరాన్ని పూర్తి చేసినాడు గంగులయ్య.

" కుడిపక్క మీసం తక్కువ పెట్టినట్టుండావ్... గదరా?" అద్దంలోకి చూసుకుంటూ అనుమానంగా అడిగినాడు విజయరాఘవరెడ్డి.

విజయరాఘవరెడ్డి ప్రశ్నతో గంగులయ్య ఉలిక్కిపడి, తమాయించుకున్నాడు.

" ఏం లేదులే సోమీ... మీసం దర్జాగా కుదిరిందిలే సోమీ..!" అంటూ కిందపడిన వెంట్రుకలను శుభ్రం చేస్తూ. సామాన్లు సర్దుకున్నాడు గంగులయ్య.

"ఏమే.. నీళ్ళు తోడినావ్" రెడ్డెమ్మను కేకలేస్తూ, పీటపై నుండి లేచి స్నానానికి ఇంట్లోని జాలాడి వైపు నడిచాడు, విజయరాఘవరెడ్డి.

ఇంటిముందు వేపచెట్టుకు ఊయళ్ళు కట్టుకుని ఊగుతున్న విజయరాఘవరెడ్డి కూతురూ, ఇద్దకు కొడుకులూ, నాయన ఇంట్లోకి పోగానే మరింత జోరుగా ఊగడం మొదలు పెట్టినారు.

ముఠాకక్షలూ, రాజకీయాలూ దినచర్యగా గడుపుతున్న విజయరాఘవరెడ్డికి పండుగలూ, పబ్బాలూ ఆమడ దూరమే! ఒక చిన్న కంట్రాక్టుకోసం తలెత్తిన పేచీ, పక్క ఊరి చెన్నారెడ్డికీ తనకూ మధ్య ముఠాకక్షలకు దారితీసింది. రాజకీయాలు, ముఠాకక్షలకు ఎప్పటికప్పుడు ఆజ్యం పోస్తున్నాయి. హత్యల దాకా పరిస్థితి వెళ్ళింది. గలాటలూ, పోలీసులూ, కేసులూ, లాయర్లూ, కోర్టు వాయిదాలూ, ఎన్నికల ప్రచారాలూ, కిడ్నాప్‌లూ, బెదిరింపులూ, పంచాయితీలూ, రెకమండేషన్లూ, కాంట్రాక్టు పనులూ, సారా వ్యాపారాలూ, విజయరాఘవ రెడ్డి దినచర్యలో చోటు చేసుకునే అంశాలు. తమ నాయకుడైన మాజీ ఎమ్మెల్యే భార్యా, పిల్లలతో అమెరికా పర్యటనకు వెళ్ళిపోవడంతో విజయరాఘవరెడ్డికి కొన్నాళ్ళపాటు ఊళ్ళో ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

స్నానంచేసి, తెల్లబట్టలు ధరించిన విజయరాఘవరెడ్డి మొగసాలలోకి వచ్చి వాలుకుర్చీలో కూర్చున్నాడు. స్టీలు గ్లాసులో కాఫీ తెచ్చి ఇచ్చింది రెడ్డెమ్మ. మోద కట్టుకుని తెచ్చిన ఇస్త్రీ బట్టలను ఎంచుకుని ఇంట్లోకి తీసుకెళ్ళిందామె. రామన్న విజయరాఘవరెడ్డికి దూరంగా గొంతు కూర్చుని మౌనంగా ఉండిపోయినాడు.

పిల్లల ఆట, పాటలను చూస్తున్న విజయరాఘవరెడ్డిలో చిన్ననాటి జ్ఞాపకాలు మెదులుతున్నాయి. పీర్లపండుగ నాడు పశువులకు గంగిరెద్దు వేషాలు వేసి ఆట ఆడించడం, దీపావళి నాటి రాత్రి సుడులు తిప్పడం, విజయరాఘవరెడ్డి గుర్తుకు చేసుకుంటున్నాడు. ఒళ్ళో వత్తి, వంగుడు గుర్రం, ముక్కులు గిల్లుడు, దాగుడు మూతలు, వెన్నెల రాత్రుల్లో సాగిన పిల్ల జాతరలు! చిల్లాకట్టె, బారా కట్టె ఆటలతో పొద్దు గడిచిపోయేది. చింత చిగురు కోసుకోవడం, ఈతకాయలు రాల్చుకోవడం, తాటి ముంజెలు కొట్టుకోవడం, చేపలూ, ఎండ్రకాయలూ కాల్చుకు తినడం, ఈతకొబ్బెర, నాగమల్లి గుబ్బ, కుందేటి కొమ్ములూ, జున్నింగి చెరుకులూ... చిన్నతనం మొత్తం విజయరాఘవరెడ్డికి మళ్ళీ గుర్తుకు వచ్చింది.

విజయరాఘవరెడ్డి పట్టణానికి వెళ్ళకుండా ఇంటిదగ్గరే ఉండిపోవడంతో పిల్లలు స్వేచ్ఛగా ఆడుకోలేకపోతున్నారు. ఊరిజనంతో కలిసి ఉరకలు వేస్తూ వసంతాలు చల్లుకోవాలనే ఉబలాటంతో, ముందు రోజు రాత్రే సిద్ధం చేసుకున్నా, వసంతాన్ని బయటకు తెచ్చే సాహసం చేయలేకపోతున్నారు.

ఊళ్ళో వసంతాల కోలాహలం మరింత ఊపందుకుంది. విజయరాఘవ రెడ్డితో వరుస ఉన్న కుటుంబాల పిల్లలు, వసంతంతో వచ్చి, విజయరాఘవరెడ్డిని చూసి గేటు దగ్గరి నుండే వెనక్కి వెళ్ళిపోతున్నారు. విజయరాఘవరెడ్డి గంభీ రంగా కూర్చుని ఇదంతా గమనించని వాడిలా ఉండిపోయినాడు. విజయ రాఘవరెడ్డితో పని ఉండి వచ్చిన గ్రామస్తులు పొడిపొడిగా మాట్లాడి వెళ్తున్నారు. రెడ్డెమ్మ కూడా బెరుకు బెరుకుగా అటూ ఇటూ తిరుగుతూ తన పనులు తాను చేసుకుంటూ ఉంది. పండుగ కోలాహలం చెవులను తాకడంతో చిన్నప్పుడు వసంతాలు చల్లుకున్న జ్ఞాపకాలు విజయరాఘవరెడ్డిలో మెదిలాయి. నవ్వులాటనూ... కలుపుగోలు తనాన్నీ, వేళాకోలాన్నీ దూరంగా నెట్టి గంభీర ముద్రను ధరించకతప్పని జీవన సరళి. భార్యాపిల్లల దగ్గర కూడా భేషజం తప్పడం లేదు.

పండుగ కోసం చేసిన ఓలిగెలు తెచ్చి రామన్న బుట్టిలో వేసింది రెడ్డెమ్మ. తరతరాలుగా రామన్న వంశీయులే విజయరాఘవరెడ్డి కుటుంబానికి ఉద్యోగం చేస్తున్నారు. విజయరాఘవరెడ్డి చిన్నగా ఉన్నప్పుడు రామన్నే ఎత్తుకుని తిప్పేవాడు. రామన్న భార్య చాకిరేవుకు తీసుకెళ్ళి సంగటి తినిపించేది. నూనూగు మీసాల వయసు వచ్చేదాకా రామన్న వరుస కలుపుకుని విజయరాఘవరెడ్డిని "ఓయ్" అంటూ పిలిచేవాడు. పనీపాటల వాళ్ళు, రైతులూ, వరుసలు కలుపుకుని పరస్పరం పిలుచుకోవడం సాధారణమే అయినా, 'పార్టీ' నడుపుతున్న విజయరాఘవరెడ్డిని పలుకరించాలంటేనే రామన్న ఒకరకమైన భయానికి గురౌతున్నాడు.

ఊళ్ళో నుండి ఒక గుంపు వసంతాలు చల్లుకుంటూ విజయరాఘవరెడ్డి ఇంటి వైపుగా వస్తోంది. ఇరవైమందికి పైగా ఉన్న ఆ గుంపులో ఊళ్ళోని అన్ని కులాల వాళ్ళూ ఉన్నారు. వసంతాలతో తడిసి ముద్దలైనారు వాళ్ళు. విజయరాఘవరెడ్డికి బావమరిది వరుస అయ్యే పక్కింటి సుబ్బిరెడ్డీ, చాకలి రామన్న కొడుకు వెంకటేశూ వారిలో ఉన్నారు. సుబ్బిరెడ్డి గేటు దాటి నేరుగా వచ్చి విజయరాఘవరెడ్డి

కూతురిపై వసంతం గుమ్మరించినాడు. నాయన అరుస్తాడనే భయంతో ఆపాప ఏడుపు ప్రారంభిం చింది. సుబ్బిరెడ్డితో పాటు గుంపులోని వారంతా ఒక్కరొక్కరే గేటుదాటి వచ్చినా విజయ రాఘవరె డ్డిపై వసంతాలు చల్లేందుకు ఎవరూ సాహసించ లేక పోతున్నారు. ఆయుధాలతో సిద్ధంగా వున్న అంగరక్షకులు విజయ రాఘవ రెడ్డికి మరింత దగ్గరగా జరిగినారు. సుబ్బిరెడ్డి, విజయ రాఘ వరెడ్డిని మర్యాద పూర్వకంగా పలుకరించినాడు. పలుకరింపునకు ప్రతిగా విజయ రాఘవరెడ్డి తల ఊపుతూ కనుబొమలు ఎగరేసినాడు. గుంపులోని వారు, వారిలో వారే వసంతాలు చల్లుకుంటు న్నారే తప్ప, విజయరాఘవ రెడ్డి భార్యా, పిల్ల లపై కూడా వసంతం చల్లడానికి వెనుకాడుతు న్నారు. పాపమాత్రం అలాగే ఏడుస్తూనే ఉం ది. విజయరాఘవరెడ్డి కూతురిని సముదా యించేందుకు ప్రయ త్నించలేదు. విజయ రాఘవరెడ్డి కొడుకులి ద్దరూ ఇంట్లోకి పరుగెత్తి వసంతాలు తెచ్చి గుంపుపై చల్లడం ప్రారంభించి నారు. విజయరాఘవరెడ్డి గంభీ రంగా మీసాలు మెలేసినాడు. పాప ఇంకా ఏడుస్తూనే ఉంది.

**విజయరాఘవరెడ్డి కుర్చీలోంచి లేచి ముందుకు అడుగులు వేసినాడు. ఆయుధాలు తడుముకు ని అంగరక్షకులు కూడా ముందుకు కదిలినారు. వసంతాలు చల్లుకుంటున్న గుంపు వైపునకు విజయరాఘవరెడ్డి నడక ప్రారంభించినాడు. గుంపులోని కొందరు విజయరాఘవరెడ్డి రాక ను గమనించి వసంతాలు చల్లుకోవడం ఆపి స్థానువులై నిలబడిపోయినారు**

రామన్న పాప దగ్గరగా వచ్చి సముదాయించేం దుకు ప్రయత్నిస్తున్నాడు.

" చిన రెడ్డెమ్మా... ఊరుకో సోములూ... వాన లో తడవని వాళ్ళూ... వసంతంలో మునగని వాళ్ళూ... దరిద్రులంట!" పాపను గడ్డం పట్టుకు ని బతిమాలినాడు రామన్న.

రామన్న మాటలు విజయరాఘవరెడ్డిలో కంప నాలు సృష్టించినాయి. రామన్న సముదా యింపు తోనో, మరెందుకో ఏడుపు మానుకుంది పాప. తుర్రుమంటూ వెళ్ళి గుంపులో కలిసిపోయింది. పాప తమలో చేరడంతో గుంపులో కేరింతలు మొదలైనాయి. కూతురూ, కొడుకులూ చిందులు వేస్తూ వసంతాలు చల్లుకోవడంతో రెడ్డెమ్మలో ఆనందం చోటుచేసుకుంది. రెడ్డెమ్మపై అల్లుడు వరుస అయ్యే పదేళ్ల పిల్లవాడు వసంతం చల్లడం తో ఆమె ఉలిక్కి పడింది. మళ్ళీ తేరుకుని తన కూతురివద్ద ఉన్న వసంతాన్ని తీసుకుని తిరిగి ఆపిల్లవాన్ని వసంతంలో తడిపింది. గుంపు మొత్తం సరదాగా చిందులు వేయడాన్ని ఉధృతం చేశారు. వాళ్ళు రామన్నను కూడా గుంపులో కలుపుకున్నారు.

విజయరాఘవరెడ్డీ, ఆయన అనుచరులూ తప్ప, అందరూ వసంతాలు చల్లుకుంటూ ఆనం దంతో కేకలు వేస్తున్నారు.

" వానలో తడవని వాళ్లూ... వసంతంలో మునగని వాళ్ళూ దరిద్రులంట!" రామన్న మాట లు విజయరాఘవరెడ్డి చెవుల్లో పదే పదే రింగు మంటున్నాయి.

విజయరాఘవరెడ్డి కుర్చీలోంచి లేచి ముం దుకు అడుగులు వేసినాడు. ఆయుధాలు తడు ముకుని అంగరక్షకులు కూడా ముందుకు కదిలి నారు. వసంతాలు చల్లుకుంటున్న గుంపు వైపు నకు విజయరాఘవ రెడ్డి నడక ప్రారంభించి నాడు. గుంపులోని కొందరు విజయరాఘవరెడ్డి రాకను గమనించి వసంతాలు చల్లుకోవడం ఆపి స్థానువులై నిలబడి పోయినారు. రెడ్డెమ్మ, పిల్లలు గుంపు నుండి విడిపోయి మొగసాలలోకి వెళ్ళి వాకిట్లో నిలబడినారు. రామన్న అరుగు ప్రక్క, స్థంభం చాటుగా జారుకున్నాడు. విజయరాఘవ రెడ్డి గుంపును సమీపించినాడు. విజయరాఘవ రెడ్డికి దారి ఇస్తున్నట్లుగా గుంపులోని వారు రెండు పాయలుగా చీలి ప్రక్కగా నిలబడి పోయి నారు. విజయరాఘవరెడ్డి గేటుదాకా ముందుకు వెళ్ళి మళ్ళీ వెనక్కి తిరిగినాడు. అంగరక్షకులు కూడా వెనుతిరిగినారు. గుంపులోని వారందరినీ ఒకసారి పరికించి చూసినప్పటికీ వసంతాలు మయమైన వాళ్ళను, అందరినీ గుర్తుపట్టలేక పోయినాడు విజయరాఘవరెడ్డి. అవతారాలు మారిపోయినా, అవధు లు దాటిన ఆనందంలో ఉన్నారు వాళ్ళు. విజ యరాఘవరెడ్డి తనకు తానే ఒకసారి ఆపాద మస్తకం చూసుకున్నా డు. తన బట్టలు తెల్లగా మెరిసిపోతున్నాయి. ఏదో పరధ్యానంలో కుర్చీలో అలాగే కూర్చు న్నాడు విజయరాఘవరెడ్డి. ఏదో ఆశాభంగానికి గురైనట్లుగా ఉంది విజయరాఘవరెడ్డి ముఖం.

గుంపులోని వారు వసంతాలు చల్లుకోవడం మెల్లిగా ప్రారంభించినారు. రామన్న కొడుకు వెంక టేశూ, మరో యువకుడూ, పోటీపడి చల్లుకుంటు న్నారు. ఒకరిని ఒకరు వెంటాడుకుంటూ వారి ద్దరూ విజయరాఘవరెడ్డిని సమీపించినారు. ముందు పరిగెత్తుతున్న యువకునిపై, వెంకటేశు విసురుగా వసంతం చల్లినాడు. ఆయువకుడు పక్కకు తప్పుకోవడంతో వసంతం నేరుగా వెళ్ళి విజయ రాఘవరెడ్డిపై పడింది. తెల్లటి ఖద్దరు బట్టలు, వసంతపు చినుకులతో కొత్త రూపును సంతరించుకున్నాయి. అంగరక్షకులు ఉద్రేకంతో వెంకటేశుపై దూకినారు. వెంకటేశును కాలరు పట్టి ఈడ్చి, కిందపడేసి తన్నడం ప్రారంభించి నారు. విజయరాఘవరెడ్డిలో ఉద్వేగం చోటు చేసుకుంది. కుర్చీలోంచి లేచి వెంకటేశు వైపునకు వస్తున్నాడు. రామన్న వెన్నుపూసలో వణుకు ప్రారంభమైంది. తన కొడుక్కు పండుగపూటా, ఈ విధంగా రాసిపెట్టి ఉందేమో అంటూ మనసు లో దేవున్ని ప్రార్థించుకున్నాడు రామన్న. కిందప డి, అంగరక్షకులతో దెబ్బలు తింటున్న వెంకటేశు ను విజయరాఘవరెడ్డి రెట్ట పట్టుకుని విసురుగా లేపినాడు. అంగరక్షకులను ఇద్దరినీ చాచి చెంపదె బ్బలు కొట్టినాడు. ఊహించని ఈ సంఘటనతో అక్కడి వారంతా ఆశ్చర్యానికి గురైనారు.

" పండుగ పూటా ఈడ మీకేం పనిరా. లమ్డీ కొడకల్లారా... ఇంటికి పోయి చావకూడదూ..." తన చేతిలో దెబ్బలు తిన్న అంగరక్షకులను గద్దిం చినాడు విజయరాఘవరెడ్డి. అంగరక్షకులు తల లు దించుకుని గేటువైపు నడిచినారు. విజ యరాఘవరెడ్డి వసంతాన్ని తీసుకుని సుబ్బిరెడ్డిపై గురిచూసి చల్లినాడు. పిల్లలు కేరింతలు కొట్టి నారు. గుంపు గుంపంతా హుషారుగా చిందులు వేయడం మళ్ళీ ప్రారంభించింది.

వసంతకాల ఉదయాన చల్లగా వీచిన గాలితో ఆయింటి ముంగిట్లోని వేప చిగుళ్ళు సోయగంగా కదలాడ సాగినాయి. ●

## స్వాగతం

# స్వయంకృషితో విజయం



సంజీవరావు

నేను నిరుపేద కుటుంబంలో పుట్టాను. పన్నెండు సంవత్సరాల వయసు లోనే, ఇంటికి దగ్గరలో చిన్న బీడి బల్ల పెట్టి, ఖాళీ సమయంలో సోడాలు అమ్ముతూ వచ్చిన కొద్ది ఆదాయంతో ఎనిమిదవ తరగతి వరకు చదివాను. నా బాల్యం బాలకార్మికు డిగానే ముగిసింది. నా పదిహేనవ యేట ఉదయం పూట పేపర్‌బాయ్‌గా కూడా పనిచేశాను. అప్పుడే అర ఎకరం పొలం లీజుకు తీసుకొని ఆకుకూరలు, కూరగాయలు పండిస్తూ కుటుంబాన్ని పోషించేవా ణ్ణి. తర్వాత స్క్రీన్ ప్రింటింగ్ నేర్చుకొని కొద్దికొద్దిగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ మరో ఇద్దరికి జీవనం కల్పించాను. నాకు ఇరవై రెండో ఏట పెళ్ళైంది. జీవితంలో ఎన్నో కష్ట, నష్టాలను ఎదుర్కొంటూ భయాన్ని వదిలి విజయాన్ని చేకూర్చుకున్నాను. ఇప్పుడు మా కుటుంబంలో అందరం చాలా ఆనందంగా ఉంటున్నాం.

– ద్రాక్షారం సంజీవరావు,
గంజిపాలెం, ప్రకాశం జిల్లా

# వ్యంగ్యవిచికలు

## పన్నునొప్పి



భర్త: అలా నాకే గనుక పన్ను నొప్పి వస్తే ఈ పాటికి అన్ని ప ళ్ళు తీయించేసుకునే వాడిని ..

భార్య: నీ పళ్ళైతే నేను కూడా పీకేసేదాన్ని, కానీ ఇప్పుడు నా పళ్లు కదా నొప్పిపుడతుంది.

## తండ్రీ కొడుకులు



తండ్రి: ఎవరు తెలివిగల వాళ్ళు? తండ్రా లేక కొడుకా?

కొడుకు: కొడుకే తెలివి గల వాడు.

తండ్రి: ఎలా?

కొడుకు: స్టీమ్ ఇంజన్‌ను ఎవరు కనిపెట్టారు?

తండ్రి: జేమ్స్ వాట్

కొడుకు: జేమ్స్ వాట్ కని పెట్టాడు కాని వాళ్ళ నాన్న కాదు కదా!

తండ్రి: ఆc...!

## నమ్మకం - నిజం

భార్య: నమ్మకానికి, నిజానికీ తేడా ఏమిటోచెప్పండి?

భర్త: నేను నీ భర్తను అన్నది నిజం. నువ్వు ఒక్కదానివే నా భార్యవు అన్నది నీ నమ్మకం.

## నిద్రకు పరిష్కారం



ఒక వ్యక్తి డాక్టరు వద్దకు వచ్చి ఇలా అన్నాడు: డాక్టరు గారూ, నేను ఈ మధ్య కొత్తగా ఒక బెడ్ కొన్నాను. దానిపై పడుకుంటే అసలు నిద్ర రావడం లేదు. ఏం చెయ్యాలి?

డాక్టర్ : ఒక వారం రోజుల పాటు రోజుకు 10 కిలోమీటర్లు చొప్పున పరిగెత్తు.

**ఒక వారం రోజుల తరువాత** ఆ వ్యక్తి డాక్టరుకు ఫోన్ చేస్తూ డాక్టర్ గారూ, రోజుకు 10 కిలో మీటర్లు చొప్పున వారం రోజుల పాటు పరిగెత్తాను అన్నాడు.

డాక్టర్ : ఫలితం కనబడిం దా? నిద్ర సరిగా పడుతున్నదా?

వ్యక్తి : ఎలా తెలిసేదండీ! నే ను ఇప్పుడు మా ఇంటికి 70 కిలోమీటర్ల దూరాన ఉన్నాను.

– వాణి